క్లుప్తంగా

పేటకు తరలిన స్వామివార్ల విగ్రహాలు

పెనుగంచిప్రోలు: రంగుల మహోత్సవంలో భాగంగా శ్రీగోపయ్య సమేత శ్రీతిరుపతమ్మ అమ్మవారితోపాటు సహదేవతల విగ్రహాలు గురువారం జగ్గయ్యపేటకు రంగులకు తరలివెళ్లాయి. ముందుగా అమ్మవారికి మొదటి బోనం సమర్పించేందుకు ఆలయ అర్చకులు, పాపమాంబ వంశీకులు మునేరు నుంచి నీళ్ల, తీర్థపు బిందె తీసుకు వచ్చారు. విగ్రహాలను రజకులు తలపై పెట్టుకొని గ్రామంలో ఊరేగింపు నిర్వహించి, రంగుల మండపం వద్దకు చేర్చారు. అక్కడి నుంచి ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండ్లపై స్వామివార్ల విగ్రహాలు జగ్గయ్యపేటకు తరలివెళ్లాయి. ఎడ్లబండ్ల వద్ద ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, సర్పంచి వేల్పుల పద్మకుమారి, వైఎస్సార్‌సీపీ నాయకులు మార్కెల్ల విజయనరసింహారెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు వేల్పుల రవికుమార్, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, యూత్ నాయకులు ఓర్సు గోపయ్య, పాలకవర్గ సభ్యులు కొబ్బరి కాయలు కొట్టగా బండ్లు బయలుదేరాయి.

టీటీడీ నుంచి రూ.3కోట్లు మంజూరు

జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలో రూ 2.5కోట్లతో నిర్మిస్తున్న టీటీడీ కల్యాణ మండపానికి టీటీడీ నుంచి అదనంగా మరో కోటి రూపాయలు మంజూరైనట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను తెలిపారు. ఈ నిధులతో డైనింగ్ హాల్, కిచెన్, వాటర్ సంపు తదితర పనులు చేపడుతున్నట్లు వివరించారు. అదేవిధంగా వేదాద్రిలోని శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయం సత్రం మరమ్మతులకు మరో రూ.2కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులతో వేదాద్రి ఆలయ సత్రాన్ని పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టడంతోపాటు 14 ఏసీ గదులు, వాటర్ సంపు ఏర్పాటు చేస్తామన్నారు. టీటీడీ పాలకవర్గ సభ్యునిగా తాను పేట నియోజకవర్గంలో అన్ని దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తున్నట్లు వివరించారు.

నేడు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు

వత్సవాయి : మండలంలోని దేచుపాలెం, పోలంపల్లి గ్రామాల్లో పూర్తయిన పలు అభివృద్ధి పనులను శుక్రవారం ప్రారంభించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గుత్తా శంకరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.5కోట్లతో నిర్మించిన దేచుపాలెం-గండ్రాయి రోడ్డుతోపాటు గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రం, పోలంపల్లిలో గ్రామం నుంచి తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా చిన్నమండవ వరకు నిర్మాణం చేసిన రోడ్డు, అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు వివరించారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ముఖ్యఅతిథిగా హాజరై ఆయా అభివృద్ధి పనులను ప్రారంభిస్తారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

ప్రారంభోత్సవాలకు హాజరుకండి

జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలో పలు అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను శుక్రవారం ప్రారంభించనున్నట్లు వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కఠారి హరిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు ప్రభుత్వాస్పత్రి ఆవరణలో రూ.97 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, ఇన్, అవుట్ గేట్లు, క్యాంటీన్ ఆధునికీకరణ, నూతన ల్యాబ్, స్త్రీ, పురుషుల జనరల్ వార్డులు, మార్చురీ, హిమో డయాలసిస్ మెషిన్‌ను ప్రారంభిస్తారని వివరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని వారు కోరారు. అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు జాతీయ రహదారి సమీపంలోని పీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి విప్ ఉదయభాను హాజరవుతారని ఆయన కార్యాలయ సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు నందిగామలో ఆసరా కార్యక్రమం

నందిగామ: పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు వైఎస్సార్ ఆసరా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ హాజరవుతారని వివరించారు.

అన్నదాతకు అండగా ఆర్బీకేలు

- విత్తనం నుంచి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయం దాకా స్థానికంగానే
- కస్టమ్ హైరింగ్ ద్వారా 37 మందికి ట్రాక్టర్లు
- ఆనందంలో రైతన్నలు



ముండ్లపాడులో రైతుభరోసా కేంద్రం ద్వారా విత్తనాలు పంపిణీ చేస్తున్న అధికారులు (ఫైల్)

జగ్గయ్యపేట: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా కేంద్రాల(ఆర్బీకే)తో రైతులకు ఎంతో మేలు చేకూరుతోంది. జగ్గయ్యపేట నియోజకవర్గంలో జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాలతోపాటు నందిగామ మండలంలోని ఏటిపట్టు గ్రామాల్లో మొత్తం 63 రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సేవలు అందుతున్నాయి. విత్తనం నుంచి పంట ఉత్పత్తుల విక్రయం దాకా రైతులకు ఆర్బీకేలు ఎంతో ఉపయోగపడుతున్నాయి. గత టీడీపీ ప్రభుత్వంలో వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయగా, విత్తనాలు, ఎరువులు కోసం రైతులు పడరానిపాట్లు పడ్డారు. విత్తనాల కోసం క్యూలైన్లలో నిలబడి అనేక ఇబ్బందులు పడ్డారు. అయితే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక వ్యవసాయాన్ని పండగగా మార్చారు. అన్నదాతకు విత్తనం నుంచి పంట కొనుగోలు వరకు అండగా నిలిచారు.



నవాబుపేటలో ఆర్బీకే ద్వారా రైతులకు యంత్ర పరికరాల పంపిణీ(ఫైల్)

జగనన్న ప్రభుత్వంలో రైతులకు వైఎస్సార్ రైతు భరోసా ద్వారా పంట సాగుకు పెట్టుబడి సాయం, సీజన్‌కు ముందుగానే విత్తనాలు, ఎరువులు అందజేస్తోంది. దీంతో రైతు వద్దకే సేవలందించేందుకు రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఒక్కో రైతు భరోసా కేంద్రాన్ని రూ.20 లక్షలతో అన్ని హంగులతో నిర్మించింది. ఈకేంద్రాల్లోని సిబ్బంది రైతులకు సాగు సూచనలు, సలహాలు అందజేస్తున్నారు. ఆర్‌బీకేల్లో ఉన్న కియోస్క్ యంత్రాల ద్వారా విత్తనాలు, ఎరువులు స్టాక్, బుకింగ్ వంటి సేవలు అందుతున్నాయి. ఈ-క్రాప్ బుకింగ్ ద్వారా రైతులకు పంట నష్టపరిహారం అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది.

రైతుకు వెన్నుదన్నుగా నిలుస్తున్న ప్రభుత్వం..

సీఎం జగనన్న ప్రభుత్వంలో అన్నదాతలకు ఆర్‌బీకేలు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి. పేట నియోజకవర్గంలో మొత్తం 63 ఆర్‌బీకేలు ఉంటే రైతులు 29,204 మంది ఉన్నారు. ఒక్కో రైతుకు రూ.13,500 చొప్పున 29,204 మంది రైతులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటివరకు రూ.197.12 కోట్లు వారి ఖాతాల్లో రైతు భరోసా సొమ్ము జమ చేసింది. కస్టమ్ హైరింగ్



జగ్గయ్యపేట మండలం బండిపాలెంలోని రైతుభరోసా కేంద్రం

ద్వారా నియోజకవర్గంలోని రైతులకు 37 ట్రాక్టర్లు వచ్చాయి. 280మంది రైతులకు 404 వ్యవసాయ పనిముట్లు అందజేశారు. ఈపనిముట్లలో హార్వెస్టర్, తైవాన్ పంపులు, రోటావీటర్, కల్టివేటర్, బేలర్స్, ప్లవ్ ఉన్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా జగనన్న ప్రభుత్వంలో ఆర్‌బీకేల ద్వారా అనేక సేవలు అందాయని జగ్గయ్యపేట నియోజకవర్గ రైతులు హర్షం వ్యక్తంచేస్తూ సీఎం జగనన్న ప్రభుత్వం రైతుల ప్రభుత్వమంటూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

జగనన్నకు రుణపడి ఉంటాం..



గత టీడీపీ ప్రభుత్వం హయాంలో ఎరువులు, విత్తనాల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. జగనన్న ప్రభుత్వం వచ్చాక గ్రామాల్లో ఆర్బీకేలు ఏర్పాటు చేసి అన్నీ సేవలు స్థానికంగానే అందిస్తున్నారు. ఈ-క్రాప్ నమోదుతో పంట నష్టపరిహారం కూడా వెంటనే అందుతోంది. అన్నదాతలకు అండగా నిలుస్తున్న సీఎం జగనన్నకు రుణపడి ఉంటాం.

జీతం వెంకయ్య, రైతు, వెల్దుర్తిపాడు

అన్నదాతలకు అత్యుత్తమ సేవలు..



ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాల ద్వారా అన్నిరకాల సేవలను వెంటనే అందిస్తోంది. ఈవ్యవస్థ ద్వారా వ్యవసాయం లాభసాటిగా మారింది. ఈ-క్రాప్ నమోదుతో రైతులు పంట నష్టపోతే వెంటనే నష్టం నమోదు చేస్తున్నాం. పరిహారం కూడా త్వరితగతిన అందుతోంది. రైతులకు అవసరమైన వ్యవసాయ సూచనలు, సలహాలు అందిస్తూ వారి ఉన్నతి ఆర్బీకేలు దోహదపడుతున్నాయి.

సి.భవాని, ఏడీ, జగ్గయ్యపేట

మండవ వరలక్ష్మికి ఘననివాళి





మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ వరలక్ష్మి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ మొండితోక అరుణకుమార్, ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, నాయకులు

నందిగామ టౌన్: నందిగామ మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ వరలక్ష్మి మృతి బాధాకరమని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. స్థానిక లక్ష్మీపురంలో వరలక్ష్మి సంస్మరణ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ అరుణకుమార్ మాట్లాడుతూ వరలక్ష్మి పార్టీలో నిబద్ధతగా పని చేశారని కొనియాడారు. నందిగామ పట్టణాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఆమె మృతిని నేటికీ జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వరలక్ష్మి కుటుంబసభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. వరలక్ష్మికి నివాళులర్పించిన వారిలో ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకాలపాటి కిరణ్, జెడ్పీటీసీ సభ్యులు గాదెల వెంకటేశ్వరరావు, ముక్కపాటి నరసింహారావు, పార్టీ నాయకులు దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, నెలకుదిటి శివనాగేశ్వరరావు, వైఎస్ఎన్ ప్రసాద్, ఆవుల రమేష్, కందుల నాగేశ్వరరావు, కోటేరు ముత్తారెడ్డి, కార్యకర్తలు ఉన్నారు.

వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యం తగదు

నందిగామ: రహదారి భద్రత ప్రతిఒక్కరి బాధ్యతగా గుర్తించాలని ఆర్టీవో ఎం.పద్మావతి సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం నందిగామలో ప్రత్యేక బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆర్టీవో జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆర్టీవో మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ కూడా బాధ్యతయుతంగా వ్యవహరించాలన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరమన్నారు. అధిక ప్రమాదాలకు మద్యం సేవించి వాహనాలు నడపడమే ప్రధాన కారణమన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదానికి గురైతే ఆ వ్యక్తి కుటుంబమంతా బజారుపడుతుందన విషయాన్ని వాహనచోదకులు గమనించి జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. ఎంవీఐ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.



'సిద్ధం' బహిరంగసభకు తరలిరండి

ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏలూరులో శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిద్ధం భారీ బహిరంగసభను పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పిలుపునిచ్చారు. సిద్ధం భారీ బహిరంగ సభకు సంబంధించి స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం రాత్రి ఆయన ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ అరుణకుమార్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతిఒక్కరూ సభలో పాల్గొనాలన్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం భారీ బహిరంగసభను నిర్వహిస్తున్నారని వివరించారు. నందిగామ పట్టణంతోపాటు నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి భారీసంఖ్యలో పాల్గొని ఎన్నికల ముందే వైఎస్సార్‌సీపీ విజయాన్ని



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ అరుణకుమార్

ప్రతిపక్ష పార్టీలకు చాటిచెప్పాలని సూచించారు. అనంతరం సిద్ధం బహిరంగసభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, నాయకులు నెలకుదిటి శివనాగేశ్వరరావు, పాములపాటి రమేష్, ఓర్సు జ్వాలా, తానూరి రాము, పాకాలపాటి కిరణ్, షేక్ యాకుబ్‌అలీ, మాడుగుల మనోహర్, రాజశేఖర్, విశ్వనాథపల్లి కృపారావు, సతీష్‌రెడ్డి, గద్దె రమేష్, నాదెండ్ల నరేంద్ర, బాపట్ల సాంబయ్య, బండారు వెంకట్రావ్, కరి రవీంద్ర, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహితకు అత్తింటి వేధింపులు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): వివాహితను అత్తింటి వారు వేధింపులకు గురిచేయడంతో బాధితురాలు కొత్తపేట పోలీసులను ఆశ్రయించింది. అత్తింటి వారిపై గురువారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... టైలర్‌పేట పెనుమాక దేవదాసు వీధికి చెందిన శివజ్యోతి 2021లో పెడనకు చెందిన వీణం సాయిప్రవీణ్ పవన్‌కుమార్‌ను ప్రేమించి పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్నారు. శివజ్యోతి ప్రస్తుతం 49వ డివిజన్ 167వ సచివాలయ పరిధిలో వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తోంది. పెడనలో కాపురం ఉన్న సమయంలో అత్తింటి వారు శివజ్యోతిని వేధింపులకు గురిచేశారు. దీంతో పుట్టింటి నుంచి రూ. 7 లక్షలను తెచ్చి భర్త, అత్త పార్వతి, ఆడపడుచు విష్ణుమహంతి సరితకు ఇచ్చారు. గత ఏడాది విజయవాడకు బదిలీపై వచ్చిన శివజ్యోతికి ఇక్కడ కూడా వేధింపులు ఎక్కువ కావడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అందరి అభివృద్ధే జగనన్న లక్ష్యం

విప్ ఉదయభాను



క్రిస్టియన్‌పేట వాసులను ఆప్యాయంగా పలకరిస్తున్న విప్ సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్: రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పేర్కొన్నారు. స్థానిక 25వ వార్డు క్రిస్టియన్‌పేటలో గురువారం ఆయన గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉదయభాను ఇంటింటికి వెళ్లి క్రిస్టియన్ పేట వాసులను ఆప్యాయంగా పలకరించారు. వారి యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ప్రజలకు సంక్షేమ పథకాల అమలు తేదీలతో కూడిన క్యాలెండర్‌ను అందజేస్తూ ప్రభుత్వం నుంచి చేకూరిన లబ్ధిని వివరించారు. ఈసందర్భంగా పలువురు స్థానికులు మాట్లాడుతూ తమకు ఇంటి స్థలాలు, పక్కాగృహాలు ఇప్పించాలని ఎమ్మెల్యే ఉదయభానుకు విజ్ఞప్తి చేయగా తప్పకుండా ఇళ్లస్థలాలు, పక్కాగృహాలు మంజూరు చేయిస్తానని వారికి ఆయన హామీ ఇచ్చారు. వైఎస్సార్ చేయూత, పింఛను, ఆసరా, రైతు భరోసా, ఇంటి పట్టా వంటి సంక్షేమ పథకాల నుంచి తాము లబ్ధిపొందామంటూ క్రిస్టియన్‌పేటవాసులు హర్షం వ్యక్తంచేశారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నకు గెలిపించుకుంటామంటూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే ఉదయభానుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ కులమతాలు, పార్టీలు, వర్గాలకతీతంగా అవినీతికి తావులేకుండా సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా పథకాల లబ్ధిని నేరుగా ప్రజల ఖాతాలో జమచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99.5శాతం నెరవేర్చారని గుర్తుచేశారు. అర్హులంతా ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధిని సాధించాలని సూచించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచి రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా మళ్లీ జగనన్నను ఆశీర్వాదించాలని కోరారు. కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, పార్టీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు పెంటి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు పాకలపాటి సుందరమ్మ డేవిడ్, సాధుపాటి రాజు, రోశయ్య, దువ్వల రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ గెంటేల భాగ్యలక్ష్మి, నాయకులు సోమవరపు బాబు, కోలా గోపాల్, అల్లూరి భాస్కరరావు, ముత్యాల జార్జి, సచివాలయం కన్వీనర్లు అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

రంగుల మహోత్సవానికి పేటలో ఏర్పాట్లు



ముస్తాబైన రంగుల మండపం



మండపం వీధిలో చేసిన ఏర్పాట్లు

జగ్గయ్యపేట : రంగుల మహోత్సవం సందర్భంగా పెనుగంచిప్రోలులో వేంచేసియున్న గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారు, సహదేవతలు శుక్రవారం జగ్గయ్యపేటకు వస్తున్నారు. ప్రతి రెండేళ్లకొకసారి అమ్మవారితోపాటు తొమ్మిది సహదేవతల విగ్రహాలకు ఆచారం ప్రకారం జగ్గయ్యపేట దస్తావేజుల బజారులోని రంగుల మండపం వద్దకు తీసుకువస్తారు. ప్రత్యేకంగా అలంరించిన ఎడ్లబండ్లపై శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు తీసుకువస్తున్నారు. దీంతో పట్టణంలోని రంగుల మండపాన్ని సిద్ధం చేశారు. దాదాపు రెండు వారాలపాటు అమ్మవారు రంగుల మండపం వద్ద ఉండనున్నారు. చిల్లకల్లు వద్ద అమ్మవారికి రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో అమ్మవారికి ఘనస్వాగతం పలుకుతున్నట్లు అధికారులు తెలిపారు.

ఘనంగా ఏర్పాట్లు..

జగ్గయ్యపేట అర్బన్: పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారు రంగుల మహోత్సవానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రంగులమండపం వీధిలో టెంట్లు వేసి సుందరంగా తీర్చిదిద్దారు. మహోత్సవ కమిటీ సభ్యులు ఆకుల శ్రీకాంత్ కమిటీ సభ్యులతో ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. తిరుపతమ్మ అమ్మవారు, గోపయ్య స్వాములతోపాటు సహదేవతల విగ్రహాలకు రంగులు వేసేందుకు వంశపారపర్య రంగుల కళాకారులు గాజర్ల సత్యనారాయణ, భాస్కరరావు కుటుంబసభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోలు



విశ్వనాథ్



శివపార్వతి



ఎస్.వెంకటేశ్వరరావు

నందిగామ: నందిగామ ఎంపీడీవోగా ఎం.విశ్వనాథ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరావు పశ్చిమగోదావరి జిల్లాకు బదిలీకాగా, ఆస్థానంలో తాడేపల్లిగూడెంలో పనిచేస్తున్న విశ్వనాథ్ నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథ్‌కు కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు.

వీరులపాడులో...

వీరులపాడు: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా శివపార్వతి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న అరుంధతీదేవి గుంటూరుకు బదిలీకాగా, రేపల్లె పనిచేస్తూ శివపార్వతి ఇక్కడికి బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ మండలాభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు. శివపార్వతికి కార్యాలయ సిబ్బంది, నాయకులు అభినందనలు తెలియజేశారు.

కంచికచర్లలో..

కంచికచర్ల : మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎస్.వెంకటేశ్వరరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో కానూరు శిల్ప తెనాలికి బదిలీకాగా, ఆమెస్థానంలో నరసరావుపేటలో పనిచేస్తున్న ఎస్.వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని వెంకటేశ్వరరావు తెలిపారు.







వైభవంగా రంగుల మహోత్సవం

పెనుగంచిప్రోలులో శ్రీతిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారు, స్వామివార్ల విగ్రహాలను రజకులు తలపై పెట్టుకుని గ్రామంలో ఊరేగించారు. మేళతాళాలతో, డప్పు వాయిద్యాలతో చేసిన కోలాట నృత్యాలు అందరినీ అలరించాయి. బేతాళ, కొమ్ములవారి నృత్యాలతోపాటు కోలాట ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. –పెనుగంచిప్రోలు